ప్రజాశక్తి 5
మంగళవారం 6 జనవరి 2026

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆకట్టుకున్న శాస్త్రీయ నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శాస్త్రీయ నృత్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గాంచిన ప్రముఖ భరతనాట్య నృత్య కళాకారిణి డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్ ప్రత్యేక శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఇచ్చారు. భారతీయ శాస్త్రీయ నృత్యానికి అంతర్జాతీయ గుర్తింపు తీసు కొచ్చిన కళాకారిణిగా డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్‌కు విశేషమైన గుర్తింపు ఉందన్నారు. భరతనాట్యంలో లోతైన సాధనతోపాటు, సంప్రదాయానికి ఆధునిక భావప్రకటనలను సమన్వయం చేస్తూ ఆమె చేసిన నత్య ప్రయోగాలు కళారంగంలో విశేష ప్రశంసలు పొందాయన్నారు. డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్ భారత దేశంతోపాటు అమెరికా, యూరప్, ఆసియా దేశాల్లోని అనేక ప్రతిష్ఠాత్మక వేదికలపై నృత్య ప్రదర్శనలు ఇచ్చి భారతీయ సంస్కతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. ఆమె నత్యాలలో అభినయం, లయ, భావం, కథనం సమన్వయంగా ప్రతిబింబిస్తాయని, శాస్త్రీయ నత్యం కేవలం వినోద సాధన మాత్రమే కాకుండా భారతీయ తత్త్వచింతన, ఆధ్యాత్మిక భావనలకు ప్రతిరూపమని ఆమె ప్రదర్శనలు చాటి చెబుతాయని అన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహన, సజనాత్మక ఆలోచన, కళలపట్ల ఆసక్తి పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వీసీ అన్నారు. అనంతరం డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.



నృత్య ప్రదర్శన ఇస్తున్న డాక్టర్ బాలాదేవి చంద్రశేఖర్